# 1983 ఉగాది కథానికల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ!

అనగనగనగా ఓ గంధర్వుడు. సాధారణంగా గంధర్వులంటేనే విలాస పురుషులు. అందినంత అమృతం తాగడం, తళ్కార్పకుండా చూసి చూసి (దేవతలు అనిమిషులు) చిక్కినంత మంది అప్సరసలను చిక్కించుకొని కులాసాగా కాలం గడపడం వారి నైజం.

అదేమని వాళ్ళను సృష్టించిన బ్రహ్మదేవుడు కూడా అడగడు. దేవతలందరిలోకి వీళ్ళపనే హాయి. అడపాదడపా భక్తుల ప్రార్థనలు విని వున్న చోటునుంచి పెళ్ళానికి చెప్పకుండా, కండువా వేసుకోకుండా, చొక్కాకు గుండీలు పెట్టుకోకుండా కారు కూడా లేకుండా పరుగెత్తి కెళ్ళి రక్షించడమో, వరాలిచ్చి చెయ్యి కాల్చుకోవడమో వీళ్ళకు అవసరం లేదు.

రాక్షసులు స్వర్గంపై దండెత్తి వచ్చినా వీరికి వచ్చిన బాధలేదు. వాళ్ళే రాజ్యం చేసినా వీళ్ళకు వచ్చిన కీడులేదు. అలాంటి గంధర్వ కులంలోనూ కొంచెం గొప్ప అనదగ్గవాళ్ళలో పుట్టినవాడు యీ గంధర్వుడు. తాగడం, (దేవతలు అన్నం తిన్నట్లు ఎక్కడా దాఖలాలు లేవు. సుధాపానం అనబడే సురాపానమే వాళ్ళకు జీవనాధారం, ఆహారం) తిరగడం (దానికి విహారమని పేరు. ఈ గంధర్వాప్సర జంటలకోసం నందన వనంలో విడివిడిగా పూలపొదరిండ్లు ఏర్పరచాడు యింద్రుడు ఒకరి గొడవ మరొకరికి లేకుండా) మాత్రమే చేస్తూ జీవితాన్ని ఆనందంగా అనుభవిస్తూ ఆ గంధర్వుడు - ఉన్నట్లుండి ఒకానొక దుర్ముహూర్తాన ఓ ముని ఆశ్రమం ముందునుంచి వెళుతున్నాడు, ఒంటిగానే. (జంటవుంటే అక్కడికెందుకు వెళతాడు!) ఆ ఆశ్రమంలో మునిగారు శిష్య వర్గాన్ని కూర్చోబెట్టి కంట వత్తి వేసుకుని వాళ్ళ కళ్ళలో యిన్ని వత్తులు వేసి ఆయుర్వేదం-అనగా వైద్య శాస్త్రాన్ని నూరిపోస్తున్నాడు. శిష్యులంతా ఆవురావురుమని ఆ శాస్త్ర రసాన్ని తాగేస్తున్నారు. గంధర్వుడికి ఇదేదో తమాషాగా వుందనిపించింది. ఇంత పట్టుదలగా గురువు చెప్తున్నాడన్నా, యింత పట్టుదలగా శిష్యబృందం నేర్చుకుంటున్నారన్నా అదేదో విలువైన శాస్త్రమేనను కున్నాడు. అలాంటి విలువయిన శాస్త్రాన్ని అభ్యసించడం తనలాంటి వాళ్ళకు గౌరవ చిహ్నం (స్టేటస్ సింబల్) అని కూడా భావించాడు.

భావించడమే తడవుగా వెళ్ళి ఆ ముని ముందు నిలబడ్డాడు. చేతులు జోడించలేదు, తనంతటి గంధర్వుడు సామాన్య ముని ముందు చేతులు జోడించడమా అని.

ముని "ఎవరు నువ్వు" అని అడిగాడు.

దానికి గంధర్వుడు కొంచెం గర్వంగా "నేను ఓ గంధర్వుణ్ణి! మీ దగ్గర ఆయుర్వేదం నేర్చుకుందామని వచ్చాను" అన్నాడు.

"గంధర్వుడివా! అంటే నువ్వు విలాస పురుషుడి వన్న మాట."

"అవును. అందుకు సందేహమేమి! నిత్యం నా చుట్టూ కొన్ని వేల మంది తిరుగుతుంటారు. నా కనుసైగలో మెదులుతుంటారు. నేను పలకరిస్తే చాలని పరితపిస్తుంటారు. నా వంటివాడు కోరి మీ శిష్యుడుగా చేరతాననటం ...."

"మాకు మిక్కిలి అవమానకరం. నీ చుట్టూ తిరిగేవాళంతా భజనపరులేగా! పాటలు ఆటలు జూదాలు మొదలైన వాటితోపాటు అప్సరాంగనలతో వుద్యాన విహారాలుకూడా చేస్తున్న నీకు వైద్యవిద్య నేర్పబూనటం మా అవివేకాన్ని సూచించడమేగాక పాప హేతువుకూడా అవుతుంది. వైద్యం ప్రాణదాయిని. పరమపవిత్రమైంది. నీ వంటి

శ్రీ శ్రీ
లిమరుక్కులు
గోపాలాంకితం




విజయవాడ కాదది బెజవాడ
వినరార చెవులార తెలుగోడ
తొలినాటి శాసనమ్ముల జూడ
బెజవాడ రూపమే కలదాడ
నిష్ఠూరమానురా నిజమాడ
—శ్రీ శ్రీ

తాగుబోతుకూ, తిరుగుబోతుకూ నేర్పం" ముని కఠినంగా అన్నాడు.

గుండెలో మండుతున్నా అవసరం తనది కాబట్టి "మీకు ఎంత కావాలంటే అంత అమృతం యిప్పిస్తాను" అన్నాడు గంధర్వుడు.

"అంటే మాచేత తాగిస్తావా." ముని మండిపడ్డాడు.

"వజ్ర వైఢూర్యాలు, ధనధాన్యాలు ఎంత కావాలన్నా యిస్తాను. నేను సాటిలేని ధనవంతుణ్ణి!"

"వినయం లేని విద్య, అర్హత లేని ఐశ్వర్యం చేటు కారణాలు. నిన్ను చదివించనంత మాత్రాన మాకు గానీ, మా గురుకులానికిగానీ వచ్చిన లోటేమీ లేదు. నువ్వు దయచేయి" అని ముని- పాఠానికి భంగం కలిగినందువల్ల ఆ దినానికి చాలించి శిష్యులను పాఠం బట్టీ వెయ్యమని చెప్పి తాను అనుష్ఠానంలో కూర్చున్నాడు.

శిష్యులంతా తనను చూసి వెక్కిరిస్తున్నట్లు అన్పించింది గంధర్వుడికి.

అక్కడినుంచి కదిలాడన్న మాటేగానీ అవమాన భారంతో శరీరమంతా క్రుంగిపోయినట్లయిందతడికి; ఆ ముని విద్య బాగా నేర్చినవాడే అయినా కావరంకూడా హెచ్చినవాడు. ముచ్చటపడి తనంతటివాడు అడిగితే నిర్దాక్షిణ్యంగా పొమ్మంటాడా! సామాన్య శిష్యమ్మన్యుల ముందు తనను అవమానిస్తాడా! అవమాన భారంకన్నా తన మనోభీష్టం తీరలేదనే బాధ అధికంగా వుంది గంధర్వుడికి.

"నువ్వు కాకుంటే నీ తాతలాంటి వాడి దగ్గర నేర్చుకుంటానురా విద్య. మనసులో కోరిక వుండాలేగానీ మార్గాలే వుండవా" అని మునికి వినిపించేలా గట్టిగా అరిచి వెళ్ళిపోయాడు గంధర్వుడు.

అమృతం తాగకుండా అప్సరసలను చూడకుండా ఏకాంతంగా కూర్చుని ఆలోచించాడు. స్నేహితులు వచ్చి "గురూ! అమృతం తాగడానికి రావడంలేదేం? నువ్వు లేకుంటే మా మిత్ర బృందంలో కళాకాంతులే పోయాయంటే నమ్మ" అంటే విదిలించికొట్టాడు. అప్సరసలు వచ్చి "ప్రియా! నువ్వు లేకుంటే నందన వనం

# గంధర్వుల వైద్యం



జె.వి. సుబ్బలక్ష్మి

చిందరగా అనిపిస్తున్నది. మా అందచందాలు వృథా అనిపిస్తున్నవి రా ప్రియా!" అని చేయి పట్టుకుని లాగితే చెంపలు వాయించాడు. అతనిలో వచ్చిన మార్పుకు ఆశ్చర్యపోయారందరూ. గురుడికి పిచ్చెక్కింది అనుకుంటూ నిష్క్రమించారు.

ఒంటరిగా కూర్చుని ఆలోచించి ఆలోచించి చివరకు మెరుపులాంటి నిర్ణయానికి వచ్చి తృప్తిపడ్డాడు గంధర్వుడు.

శాంబరీ విద్యతో అదృశ్యరూపం ధరించి విద్య నేర్చుకున్నాడు.

విద్య పూర్తయిన మరుక్షణం నిజ రూపాన్ని ప్రదర్శించాడు ముని ముందు.

ముని ఆశ్చర్యంతో, క్రోధంతో, అవమానంతో ఎర్రబడ్డ ముఖంతో పళ్ళు పటపటలాడించాడు "నువ్వా" అంటూ.

విద్య కూడా వచ్చిందన్న అహంకారంతో నవ్వాడు గంధర్వుడు వికటంగా, వికృతంగా, దిక్కులదిరేలా, చుక్కలు కదిలేలా.

"అవును-నేనే ఏం ఆశ్చర్యంగా వుందా? వీడికి విద్య ఎలా వచ్చిందా అని ఆశ్చర్యపోతున్నావా? నీ కళ్ళుగప్పి నీ దగ్గర నేర్చుకున్నాను విద్య. శాంబరీ విద్యవల్ల అదృశ్యంగా వుండి నేర్చుకున్నాను. నేను గంధర్వుడిననీ నాకు శాంబరీ తెలుసనీ నీకు తెలియకపోవడం- హుఁ-ఆశ్చర్యమే! చదువుకు బుర్ర ఒకటే కాదు. వుపాయం కూడా వుండాలి."

"నీచుడా."

"హహ్హహ్హ! నువ్వు ఎన్నయినా తిట్టు. నాకు భయం లేదు."

"మోసం."

"నన్ను యీ మోసానికి ప్రోత్సహించింది-నువ్వేగా. వినయంతో ప్రార్థించాను. వినలేదు నువ్వు. అమృతం యిస్తానని ఆశ పెట్టాను. లొంగలేదు నువ్వు. ధనం యిస్తానని దర్పంగా అడిగాను. దానికీ ఫలితం శూన్యం. ఇక మిగిలిందొకటే మార్గం. అదే మోసం."

"ఈ మోసానికి శిక్ష అనుభవించక తప్పదు నువ్వు."

"ఓ. నేను సిద్ధమే. విద్య నేర్చుకున్నాను. నా ఆశయం సిద్ధించింది."

ముని కోపం అవధులు దాటింది తన్ను తాను మరచాడు.

"నువ్వు చేసిన యీ మోసానికి ఫలితంగా, యీ రాక్షసకృత్యానికి శిక్షగా నువ్వు రాక్షసుడవై మనుషులను చంపి తింటూ జీవించు పో" అని ఘోరంగా శపించాడు.

గంధర్వుడు రాక్షసుడుగా మారినా, తనకు నచ్చిన వైద్య విద్యను మరిచిపోయేట్లుగా ఆ ముని శపించనందుకు సంతోషించాడు.

మనుషుల వేటలో వాళ్ళమీద పడ్డాడు.

గంధర్వుడిలో యిప్పుడు రెండు దృష్టులున్నాయి.

రాక్షస దృష్టి, వైద్య దృష్టి.

రాక్షస దృష్టికి ఆహారంగా, వైద్య దృష్టికి రోగులుగా కనిపిస్తున్నారు మనుషులు.

రాక్షస రూపంతో మనుషులను చంపి తినడం బహుకాలం సాగదు. ఇక మిగిలిందతనిలోని వైద్యుడు.

ఆ వేషంలో ప్రజలను ఆకర్షించడం సులభం. ఒంట్లో కొంచెం నలతగా కనిపిస్తే చాలు వైద్యుడికోసం పరుగులుతీసే ప్రజలు కోకొల్లలు. వారిలో తనకు పనికివచ్చిన వారిని, ప్రపంచానికి పనికిరానివారిని (బీద సాదలను) గుట్టుగా చంపి, శవాల్ని బంధువులకు అప్పగించి ఆ తర్వాత ఎలాగో ఆ శవాల్ని అపహరించి తినవచ్చు. మనిషి బతికున్నన్నాళ్ళూ అమ్మా నాన్నా భార్య భర్త అని వరసలు పెట్టి పిలుచుకున్న వారంతా 'నీవులేక నేను లేను. నీతోడిదే ఈ లోకమూ' అని పాటలు పాడిన వారందరూ ఆ మనిషిలో వున్న చిటికెడు ప్రాణమూ గుటుక్కుమన్నాక శవాన్ని ఎప్పుడు పాతవేద్దామా అనుకుంటారు. కానీ ఖర్చులేకుండా శవం వెళ్ళిపోతుందంటే సంతోషించని వారుంటారా! ఈ వుపాయం అపాయం లేనిదిగా తిరుగులేనిదిగా అనిపించింది.

సంతోషంతో ఎగిరి గంతులేసి రాక్షస గంధర్వుడు వైద్య వృత్తిని స్వీకరించాడు.

ఏ రోగమూ లేకున్నా ఎప్పుడో ఒకప్పుడు ఎవరో ఒక మనిషిని దారినపోయే దానయ్యను పిలిచి "ఎందుకో నీకు ఏదో రోగం వున్నట్లుంది. సాయంకాలం యింటికి రా" అనడమూ, యింటికి వచ్చిన వాడిని అటు తిప్పి యిటు తిప్పి పరీక్షించి నువ్వు మరో నాలుగైదు నెలల కంటే బత

● శ్రీశ్రీ మొదటి పుస్తకం: 'పరిణయ రహస్యం' అనే డిటెక్టివ్ నవల.

శ్రీశ్రీ చివరి పుస్తకం: 'పాడవోయి భారతీయుడా' సినిమా పాటల సంకలనం.

● శ్రీశ్రీకి యిద్దరు భార్యలు. పెద్దావిడ వెంకటరమణమ్మగారు. 'లెనినా' వారు పెంచుకున్న కూతురు. చిన్నావిడ సరోజినిగారు- వీరికి ముగ్గురు కుమార్తెలు, ఓ కొడుకు. అబ్బాయిపేరు రమణ. అమ్మాయిల పేర్లు మంజుల, మంగళ, మాల.

కవు అని చెప్పడమూ, ఆ తర్వాత నిర్ణీత సమయానికి వాణ్ణి చంపి పద్ధతి ప్రకారం శవాన్ని అపహరించి తీరికగా దాన్ని తిన డమూ - ఇదీ గంధర్వ రాక్షస వైద్యుడి కార్యక్రమం.

అతగాడలా ఎంత మందిని చంపా డంటే — ఓసారి తన దిన చర్య పుస్తకం దుమ్ముదులిపి తిరగవేస్తుండగా బయటపడ్డ మృతుల సంఖ్యనుచూసి కళ్ళుతిరిగి వెంటనే పక్కనున్న పాత్రలోంచి తాజా మనుష్య రక్తం తీసుకు తాగి తేరుకున్నాడు గంధర్వ వైద్య రాక్షసుడు. 'బాపురే! యిందరు మానవులు మరణించినా ఒక్కరూ తనను నిలదీయలే దెందుకని! నీ వల్ల, నీ వైద్యం వల్ల యిందరు చచ్చారు అని ఒక్కరూ ప్రశ్నించరే! ఎవరో ఎవరినో ఎందుకో హత్యచేస్తే హంతకుడికి మరణదండన విధించారట. మరి నేను యిన్ని హత్యలు చేస్తే తనను ఒక్కసారైనా విచారించ లేదేం. తన విషయంలో శిక్షాస్మృతి ఏమీ చెయ్యలేదా! బహుశా వైద్య వృత్తిలో వున్న సౌకర్యమే యిది అనుకున్నాడతడు. అందుకే యింత కాలం యీ దారుణ హింసా కాండ, మానవ రక్త మాంస భోజనం నిరా టంకంగా సాగుతున్నది. జై వైద్యవృత్తీ!

* * *

అది ఓ మెడికల్ కాలేజి. కాలేజీలో అడ్మిషన్లు జరుగుతున్నాయి. అర్హత గల వారికే సీటు అన్న సూత్రాన్ని నమ్మకున్న వారు ఆ కాలేజీ ప్రిన్సిపాల్‌గారు. ఆయన ముందు అప్లికేషన్లు గుట్టలుగాపడివున్నాయి. సీట్లేమో వందా పాతిక. వచ్చిన అప్లికేష న్లేమో మూడు వేలు. మెరిట్ ప్రకారం కొన్ని అప్లికేషన్లు ఏరి పక్కన పెట్టారు ప్రిన్సిపాల్‌గారు. ఆయనకు తృప్తిగా వుంది—తన కోరిక మేరకు తెలివిగలవారికే సీట్లు వస్తాయి. వారందరూ మెడిసిన్ చదివి మంచి డాక్టర్లయితే తన కాలేజీకి మంచి పేరు. ఈ మాట అనుకుంటూ ఆయన ప్యూన్‌ను పిలిచి తలుపులు వేయించి యింటి దారి పట్టారు. ఆ రాత్రి ఆయనకు హాయిగా నిద్రపట్టింది.

మర్నాటి వుదయం కాలేజీకి వెళ్ళారు. తను వేరుగా తీసిపెట్టిన అప్లికేషన్లు మరో సారి పరిశీలిస్తున్నారు.

రావచ్చా అని అడగకుండానే లోపలికి వచ్చాడో యువకుడు. కూర్చోవచ్చా అని అడగకుండానే కూచ్చున్నాడు ప్రిన్సి పాల్‌కు ఎదురుగా వుండే కుర్చీలో.

"నాకు సీటు వచ్చిందా" కరకుగా అడి గాడు.

"నీ పేరు?"

"ఇందీవర్"

## శ్రీశ్రీ

దీపం ఆరిపోయింది
దిక్సూచి కూలిపోయింది
సూర్యనేత్రం కన్నుమూసింది

నవ్యచేతన వెన్ను విరిగింది
ఈ శతాబ్దాన్ని
మడిచి జేబులో పెట్టుకున్న
మహాకవి వెళ్ళిపోయాడు!

—అదృష్టదీపక్

"రాలేదు" అప్లికేషన్లు తిరగేసి చెప్పాడు ప్రిన్సిపాల్.

"ఎందుకు రాలేదు?"

"నీకు మెరిట్ లేదు."

"మెరిట్ లేకుంటే నాకు సీటు యివ్వరా! చూడండి మీకు ఎంత కావాలన్నా యిస్తాను. సీటు కొనుక్కుంటా నన్నమాట మరోలా చెప్పాలంటే. లక్షలైనా పర్వాలేదు. ఇప్పుడు చెప్పండి. నాకు సీటు యిస్తారా! ఇస్తే ఎన్నిలక్షలు?"

ప్రిన్సిపాల్ క్షణం ఆలోచించాడు. కళ్ళు మూసుకుంటే అతడి కళ్ళముందు దృశ్యం లీలగా కన్పించి మాయమైంది. సో యితడు పూర్వ పూర్వ....జన్మలో ఆ గంధర్వుడన్నమాట! తాను ముని. ఆ రోజున ఇతడు వైద్య విద్యకు వనికి రాదంటే యిలాగే మణులు వజ్ర వైఢూర్యాలు ధన ధాన్యాలు యిస్తానన్నాడు. ఆనాడు తాను తెలివి తక్కువగా నిరాకరించాడు వాటిని. కానీ ఆ గంధర్వుణ్ణి వైద్యం చదవకుండా చెయ్యలేకపోయాడు. ఆ గంధర్వుడు మరో మార్గాన శాంబరితో అదృశ్యుడుగా వచ్చి వైద్యం నేర్చుకున్నాడు. ఇప్పుడూ అంతే! ఇతడిచ్చే ధనం కాదంటే, తానుగానీ యిత డికి సీటు యివ్వ నిరాకరిస్తే, ఇతడు వూరు కోడు. మరో మార్గాన ఏ రికమెండేషనో పట్టుకొస్తాడు. అప్పుడు సీటు యివ్వక తప్పదు. అప్పుడు తన పని అన్నివిధాలా

చెడుతుంది. డబ్బుకు డబ్బు దక్కక పోగా రికమెండ్ చేసిన వారికీ అది తెచ్చి సీటు సంపాదించిన యీ యిందీ వర్‌కి కూడా జన్మంతా లోకువై పోతాడు. ఆ యిచ్చేదేదో పుచ్చేసుకుంటే సరి! డబ్బుకు డబ్బూ దక్కుతుంది. సీటు అడగ్గానే యిచ్చి నందుకు యిందీవర్ తనకు కృతజ్ఞుడిగా వుంటాడు. ఇటువంటి పలుకుబడీ డబ్బూ గల యువకుడు తన చేతిలో వుంటే ఏ నాటి కైనా తనకు వుపయోగపడవచ్చు. ఇతడి వల్ల తన జాతకమే మారిపోవచ్చు.

ప్రిన్సిపాల్ కళ్ళు తెరిచి యిందీవర్‌తో "సరే సాయంకాలం యింటికిరా మాట్లాడు కుందాం. నీకు సీటు వచ్చిందనే అనుకో" అన్నాడు.

సాయంకాలం ప్రిన్సిపాల్ యింటి దగ్గర యిందీవర్‌కు, అతడికీ జరిగిన ఒప్పందం ప్రకారం ఇందీవర్ మొదట లక్ష రూపాయలు ఇచ్చేట్లు ఏటా పదివేలు యిస్తూ చదువు పూర్తయి డిగ్రీ వచ్చాక మరో లక్ష యిచ్చేట్లూ ఒప్పుకున్నాడు యిందీ వర్.

ప్రిన్సిపాల్ 'దయ' వల్ల యిందీవర్‌కు సీటు వచ్చింది మెడికల్ కాలేజీలో.

ప్రిన్సిపాల్ బాగా ఆలోచించాడు. తనకు ముందు ముట్టవలసిన లక్ష ముట్టింది. చదువు తున్న రోజుల్లో యిందీవర్ సంవత్సరానికి పదివేల వంతున యిస్తానన్నాడు. ఆ చదువు కాలం కొంచెం పొడిగిస్తే తను ఎక్కువ ఆదాయం పొందవచ్చు. అందుకే యిందీవర్ చదువును ఐదునుంచి పది ఏండ్లకు పొడి గించాడు. మొత్తం మీద ప్రిన్సిపాల్‌కు మూడు లక్షలు ముట్టింది.

ఇందీవర్ పూర్వ పూర్వ....జన్మస్మృతు లను మరచిపోలేదు. ఆ ప్రకారం అతడు అప్పటిలాగే అదృశ్య రూపంలో వుండి విద్య నేర్చుకుంటున్నాడు. అంటే కాలేజీకి వస్తే వస్తాడు లేకుంటే లేదు. అటెండెన్సు మాత్రం నూటికి నూరుపాళ్ళు వుంటోంది. రెండేండ్లకోసారి క్లాసు మారుతూ వైద్య విద్యను పూర్తి చేశాడు.

ప్రైవేటు ప్రాక్టీసు పెట్టాలని ఆలో చిస్తున్న యిందీవర్‌కు ప్రిన్సిపాల్ గారే వుచిత సలహా యిచ్చారు.

"నీవంటివాడు ప్రైవేటు ప్రాక్టీసుపెట్టే కన్నా గవర్నమెంటు హాస్పిటల్లో చేరితే మంచిది-కోపగించుకోకు. నీకు ప్రైవేటు ప్రాక్టీసు పెట్టే స్తోమతా, వైద్యంచేయగల నేర్పూ వున్నాయి. కాదనను కానీ ముందుగా గవర్నమెంటుహాస్పిటల్లోచేరి అప్రెంటిస్‌గా కొన్నాళ్ళుచేస్తే ఆ అనుభవంమీద ప్రాక్టీసు సులభ మవుతుంది."

ఇందీవర్ బాగా ఆలోచించాడు. ఏదో


మూడు దినపత్రికల్లో ఒకే స్టీమర్ హెడ్ లైన్ రావడానికి కారణం శ్రీశ్రీ అస్త మయం.

ఆయన మరణవార్తను జూన్ 16వ తేదీ దినపత్రికలు మూడు "మహాకవి శ్రీశ్రీ మహా ప్రస్థానం" అని ఒకే మోస్తరుగా ప్రచురించాయి.

ప్రిన్సిపాల్ దయవల్ల తాను మెడిసిన్ పాసయి డిగ్రీ తీసుకున్నాడు గానీ, తనకు వైద్యం ఏం వచ్చుని! అసలు తను కాలేజీకి వెళ్ళింది ఎప్పుడని! ఖర్మకాలి రోగులెవ రైనా తన డిస్పెన్సరీలో చస్తే చెడ్డపేరు తనకు వస్తుంది. గవర్నమెంటు హాస్పిటల్లో అయితే రోజూ ఎన్నో దిక్కుమాలిన పీనుగలు తయారవుతుంటాయి. తను తయారు చేసిన పీనుగల్ని ఆ పీనుగల్లో కలిపేస్తేసరి. అవి తను తయారుచేసినవేనని రుజువు ఏమిటి! కొన్ని సంవత్సరాలు గవర్న మెంటు డాక్టరుగా పని చేశాడు. 'అనుభవం' గడించాడు.

ఆ తర్వాత సొంత డబ్బు ఖర్చు పెట్టు కుని విదేశాలు వెళ్ళాడు. అక్కడ సరదాగా తిరిగి విదేశీ మద్యాన్ని సేవించి కులాసాగా కాలం గడిపి తిరిగి యిండియా వచ్చాడు. ఫారిన్ రిటర్న్డ్ డాక్టరు అని అందరూ **అనుకున్నారుగానీ అతడు ఫారిన్ వెళ్ళింది చదువుకోసం కాదనీ, అలా అనిపించ డానికి కేవలం ఓ ప్లెజర్ ట్రిప్పు వేశాడనీ దగ్గరివారికి మాత్రమే తెలుసు.**

**ఆ తర్వాత ఓ శుభ ముహూర్తాన పెద్ద బోర్డు తగిలించి పెద్ద బిల్డింగులో సొంతంగా ప్రాక్టీసు పెట్టాడు. అతడి ప్రాక్టీసు మూడు ఆపరేషన్లు, ఆరుపోస్టు మార్టంలుగా**



వర్ధిల్లుతున్నది.

ఇందీవర్‌కు పట్టిన 'దశ' చూసి మిగి లిన గంధర్వులు కూడా భూమిపై అవత రించి మెడికల్ కాలేజీకి ప్రదక్షిణం చేసి డొనేషన్ అనబడే గౌరవప్రదమైన పేరు గల లంచం యిచ్చి సీట్లు, డిగ్రీలు సంపా దించారు. అదృశ్యరూపంలో కూడా విద్య నేర్చుకోడానికి యిష్టపడనివారు డైరెక్టుగా బోగస్ సర్టిఫికెట్లు కొనుక్కుని ఘనంగా ప్రాక్టీసు పెట్టేశారు.

ఒకప్పటి అదృశ్య రూపంలో వుండి విద్య నేర్చిన ఆ గంధర్వుడి గురువు, మొన్న తెలిసీ డబ్బు తీసుకుని యిందీవర్‌కు డిగ్రీ యిప్పించిన ప్రిన్సిపాలూ అయిన మునిపుంగవుడు యిటీవలే పరమపదించాడు ఒకానొక గంధర్వుడి వైద్యంవల్ల.

అప్పుడుగానీ తెలియలేదతనికి- మోసం చేశాడన్న కోపంతో వైద్యం నేర్చిన గంధర్వుణ్ణి రాక్షసుడుగా మనుష్యులను చంపి తినమని శాపమివ్వడం ఎంత తెలివి తక్కువతనమో! ఆ వైద్యగంధర్వుడికి యిన్‌డైరెక్టుగా మనుషులను చంపి తినడా నికి తాను లైసెన్సు ఇచ్చానని గ్రహించిన అతడి ఆత్మ క్షోభించింది.

గంధర్వుల వైద్యం రూపుమాసిపోయిం దని తెలిస్తేనే అతడి ఆత్మ శాంతిస్తుంది.

(ఈ కథ ఎవరినీ వుద్దేశించి వ్రాసినది కాదు)


# నవభారత్ 83



- ఆంధ్రజ్యోతి వారపత్రికలో సీరియలవుతున్నప్పుడు ప్రసిద్ధ డాక్టర్ను, ప్రముఖ ఇంజనీర్ను, వారి విద్యార్థి దశలో ఎదుర్కొన్నరాగింగ్ అనుభవాలను కథలు కథలుగా చెప్పిన నవల.
- ఆవేశ కావేషాలతో ఆరంభమై యవ్వనపు ప్రేమ పందాలతో పోటీలు పడ్డ మధుర ప్రణయ కావ్యం.

ప్రఖ్యాత నవలా రచయిత కొమ్మూరి వేణుగోపాలరావు ప్రేమనవలా పందిరిలో ఊపిన సరికొత్త నవలా ఊయల

## ఊగవే ఉయ్యాల వెల రూ॥ 15/-

మీ దగ్గర బుక్‌స్టాల్స్‌లో లభించును. లేదా పుస్తకం వెల M.O. చేయండి. పోస్టు ఖర్చులకు V.P.P. పంపుతాము.

## నవభారత్ బుక్ హౌస్
కారల్‌మార్క్స్ రోడ్ విజయవాడ-2





భారత దేశంలో ప్రఖ్యాతి గాంచిన

## డయొనారా టీవీ

మేము అధికృత డీలర్లము

## మెస్సర్స్. ముట్లుపల్లి లక్ష్మయ్య సన్స్,
క్లాత్ బజార్, గుంటూరు- 3. ఫోన్: 20371.

అమ్మిన తర్వాత కంపెనీ ఇంజనీర్లచే సర్వీసు మా ప్రత్యేకత!